RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక


ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 248 గురువారం జూలై 4 2025, పేజీలు - 4 వేల : 2/-


https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# సమాచార హక్కు చట్టానికి తూట్లు....





- నెలలు గడిచిన సమాచారం ఇవ్వని రెవిన్యూ అధికారులు
- దేవాదాయ భూములకు సంబంధించి వివరాలను దరఖాస్తు
- ఎమ్మార్వో మరియు డిప్యూటీ తహశీల్దార్ ప్రవర్తించిన తీరు
- చట్టం ఏమి చెపుతుంది?

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:నెలలు గడిచిన సమాచారం ఇవ్వని రెవిన్యూ అధికారులు వివరణ అడుగగా దురుసు ప్రవర్తన పాలేరు నియోజకవర్గం, తిరుమలాయపాలెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా అందుకు మండల ఎమ్మార్వో మరియు డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ నిరాకరించినట్లుగా దరఖాస్తు దారుడు వాపోయాడు. మార్చి 11, 2025 వ తేదీన దేవాదాయ భూములకు సంబంధించి వివరాలను దరఖాస్తు దారుడు కోరగా సంబందిత సమాచారాన్ని అధికారులు అందించక పోవటంతో జాప్యానికి గల కారణాలను తెలుసుకుందామని జులై 02 బుధవారం రోజు దరఖాస్తుదారుడు తహశీల్దార్ ఆఫీస్ నకు వెళ్లి ఇన్ని రోజులు గడిచిన సమాచారం ఎందుకు ఇవ్వలేదని అడగగా ఎమ్మార్వో మరియు డిప్యూటీ తహశీల్దార్ ప్రవర్తించిన తీరు దరఖాస్తుదారున్ని విస్తు గొలిపింది. మాకు కాలి లేదు నేను బదిలీపై నూతనంగా వచ్చాను అని చెప్పటంతో ఆశ్చర్యపోయిన దరఖాస్తురుడు వెంటనే తహశీల్దార్ విల్సన్ ను కలవగా అప్లికేంట్ అధికారిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయండి అని దురుసుగా ప్రవర్తించాడు నేను చేసేది ఏమీ లేదంటూ అక్కడ నుంచి వెళ్లిపోయాడు.చట్టం ఏమి చెపుతుంది? సమాచార హక్కు చట్టం, 2005 అనేది భారతీయ పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే ఒక ముఖ్యమైన చట్టం. ఈ చట్టం ప్రకారం, పౌరులు ఏదైనా ప్రభుత్వ అధికారి నుండి సమాచారాన్ని అభ్యర్థించవచ్చు,అధికారులు నిర్ణీత కాలపరిమితిలో ఆ సమాచారాన్ని అందించాలి నిర్ణీత కాలంలో అప్లికెంట్ అధికారి స్పందించకపోతే వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయినా సరే తిరుమలపాలెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఇందుకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అప్లికేంట్ అధికారి పై తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరుతున్నాడు.

